
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జగిత్యాల
జిల్లా వార్తలు
5★★
సోమవారం 19 ఫిబ్రవరి 2024



బ్రహ్మోత్సవాలకు వేళాయె.. 8లో..

పల్లెల్లో దోమల బెడద..
● నామమాత్రంగా స్పెషల్ డ్రైవ్
● ఫాగింగ్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం
8లో..



రీ సర్వే పూర్తి

- ప్రజాపాలన దరఖాస్తులపై ఆరా
- పెద్ద ఎత్తున అసంపూర్తి అప్లికేషన్లు
- తిరిగి వెనక్కి పంపిన సర్కారు
- సమగ్ర వివరాలు సేకరించిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 1,23,868 దరఖాస్తుల తప్పుల సవరణ

జగిత్యాల, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా పాలన దరఖాస్తుల రీ సర్వేను అధికారులు వంద శాతం పూర్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం లో సమర్పించిన దరఖాస్తులల్లో తప్పులున్న వాటిని ప్రభుత్వం ఇటీవల వెనక్కి పంపింది. సంబంధిత దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో మరోమారు సర్వే జరిపి తప్పులను సవరించారు. జిల్లా వ్యాప్తంగా 1,23,868 దరఖాస్తు ల సర్వేను అధికారులు పూర్తి చేశారు. రూ. 500లకే సిలిండర్, ఉచిత వి ద్యుత్ పథకాన్ని వర్తింపజేసేందుకు ఈ నెల లో తీసుకునే బిల్లులోనే అర్హుల వివరాలను నమోదు చేసేలా కార్యాచరణ మొదలు పెట్టింది. అలాగే ప్రస్తుతం ప్రజాపాలన కార్య క్రమంలో మహాలక్ష్మి పథకం కింద రూ. 500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద స్వీకరించిన దరఖాస్తుల్లో దొర్లిన తప్పుల సవరణను పూర్తి చేసింది. ఇందులో భాగంగా జిల్లాలోని పంచాయతీలు, పురపాలక సంఘాల్లో ప్రత్యేక బృందాలు క్షేత్ర స్థాయిలో దరఖాస్తుదారుల వివరాల సేకరణకు సర్వేను గత వారం రోజుల క్రితం ప్రారంభించి వంద శాతం పూర్తి చేసింది.

● సేకరించిన వివరాల నమోదుకు కొత్త యాప్...

మహాలక్ష్మి పథకం దరఖాస్తుల్లో వచ్చిన తప్పులను సవరించేందుకు జిల్లాలో అధికారులు ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఒక్కో గ్రామంలో సు మారు 50 నుంచి 60 శాతం మంది తప్పుగానే రాశారు. ఈ తప్పులను సవరించి, తిరిగి నమోదు చేసేందుకు ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను రూ పొందించి గ్యాస్ వినియోగదారుల పేరు, గ్యాస్ కనెక్షన్ నంబర్, సంబంధి త కంపెనీ, ఆధార్, ఆహార భద్రతా కార్డుల నంబర్ల వివరాలతో ప్రత్యేక యాప్‌ను రూపొందించి కార్యదర్శులకు అందించింది. దీంతో అధికారులు నంబరు తప్పుగా నమోదైన వారి ఇంటికి వెళ్లి సరైన నంబర్‌ను పరిశీలించి నమోదు చేశారు. జిల్లాలోని అన్ని పంచాయతీలతో పాటు, ఐ యిదు మున్సిపాలిటీల్లో కమిషనర్లు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలతో కూడిన బృందాలు దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సవరించారు.

● జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తులు...

జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 3,24,532 ద రఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఇందులో గ్రామాలలో 2,49,279 దరఖాస్తులు, మున్సిపాలిటీల్లో 75,253 దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా లోని బీర్‌పూర్ మండలంలో 7,044, బుగ్గారంలో 7,630, ధర్మపురిలో 13,574, గొల్లపల్లిలో 16,255, ఇబ్రహీంపట్నంలో 13,654, జగిత్యాల రూరల్ మండలంలో 18,013, జగిత్యాల అర్బన్ మండలంలో 3,670, కథలాపూర్ లో 16,194 దరఖాస్తులు వచ్చాయి. అదేవిధంగా కొడిమ్యాలలో 14,797, కోరుట్లలో 13,126, మల్లాపూర్‌లో 17,559, మల్యాలలో 15,793, మేడిపల్లిలో 17,288, మెట్‌పల్లిలో 15,507, పెగడపల్లిలో 14,704, రాయికల్‌లో 17,213, సారంగపూర్‌లో 8,258, వెల్గటూరులో 18,000ల దరఖాస్తులు స్వీకరించా రు. ఇదిలాఉండగా జిల్లాలోని ధర్మపురి మున్సిపల్‌లో 4,922, జగిత్యాల మున్సిపల్‌లో 25,620, కోరుట్ల మున్సిపల్‌లో 23,758, మెట్‌పల్లి మున్సిపల్ లో 15,939, రాయికల్ మున్సిపల్‌లో 5,014 దరఖాస్తులు ప్రజా పాలన కార్యక్రమాల్లో స్వీకరించారు.

● రీ సర్వే జరిగిన దరఖాస్తులు 1,23,868...

జిల్లా వ్యాప్తంగా 1,23,868 దరఖాస్తులల్లో తప్పులను అధికారులు రీ సర్వే ద్వారా సవరించారు. ఇందులో బీర్‌పూర్ 2,272 దరఖాస్తులు, బు గ్గారంలో 3,319, ధర్మపరిలో 7,073, గొల్లపల్లిలో 6,736, జగిత్యాల రూరల్‌లో 7,551, జగిత్యాల అర్బన్ మండలంలో 1,562, కోరుట్లలో 5,502, మల్యాలలో 5,728, పెగడపల్లిలో 4,297, రాయికల్‌లో 5,854, వెల్గటూరులో 7,162 దరఖాస్తుల రీ సర్వే పూర్తి చేశారు. అదేవిధంగా కథలాపూర్‌లో 6,793, మల్లాపూర్‌లో 6,127, ఇబ్రహీంపట్నంలో 4,686, కొడిమ్యాలలో 5,118, సారంగపూర్‌లో 2,978, మేడిపల్లిలో 8,824 దరఖాస్తులను రీ సర్వే ద్వారా పరిశీలించి తప్పులను సవరించారు. జగిత్యాల మున్సిపల్‌లో 11,202, కోరుట్ల మున్సిపల్‌లో 8,347, మెట్‌పల్లి మున్సిపల్‌లో 4,207, ధర్మ పురి మున్సిపల్‌లో 1,990, రాయికల్ మున్సిపల్‌లో 1,830 దరఖాస్తులను రీ సర్వే ద్వారా పరిశీలన జరిపారు.

● క్షేత్ర స్థాయిలో అధికారుల పరిశీలన...

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ఎంట్రీ నివేధిక ఆధారంగా ప్రభుత్వం పలు దరఖాస్తులను పునః పరిశీలించాలని, డూప్లికేట్ వివరాలు తొలగిం చి వాస్తవ లెక్కలతో నివేదించాలని ఆదేశించింది. మహాలక్ష్మి పథకం కింద పెద్ద ఎత్తున అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను ప్రభుత్వం గుర్తించింది. రేషన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్ వివరాలు పొంతన లేనట్లు ప్రభుత్వ పరిశీ లనలో తేలింది. సంబంధిత దరఖాస్తుదారుల సమగ్ర వివరాల కోసం క్షేత్ర స్థాయిలో అధికారులు ఇంటి బాట పట్టి వివరాలను నమోదు చేశారు. ఆయా మున్సిపాలిటీల్లో కమిషనర్లు ఆధ్వర్యంలో, పంచాయతీల్లో కార్యదర్శులు ఇతర అధికారుల ఆధ్వర్యంలో వివరాల సేకరణను పూర్తి చేశారు. ఇంట్లో అందుబాటులోని కుటుంబాల దరఖాస్తుల్లోని ఫోన్ నంబర్ ఆధా రంగా అసంపూర్తిగా ఉన్న సమాచారం సరిదిద్దారు.

పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాము

- దేవరాజ్, జిల్లా పంచాయతీ అధికారి, ప్రజాపాలన జిల్లా నోడల్ అధికారి, జగిత్యాల



జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో వచ్చిన పలు దరఖాస్తుల్లో చోటుచే సుకున్న తప్పులను రీ సర్వే ద్వారా సవరించాము. ప్రజాపాలన దరఖా స్తుల ఆన్‌లైన్ ప్రక్రియ నివేదిక ద్వారా గుర్తించిన పలు తప్పులను సవ రించడానికి ఇంటింటికి వెళ్లి రీ సర్వే చేశాము. ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్ణీత రోజుల్లోనే వంద శాతం దరఖాస్తులను పరిశీలించి వివరాలను సేకరించాము. ప్రత్యేక యాప్‌లో సంబంధిత రీ సర్వే వివరాలను నమోదు చేశాము.

ఆర్‌టీసీ కార్గో ద్వారా సమ్మక్క ప్రసాదం

ఆర్‌టీసీ డీఎం విజయ మాధురి



మాట్లాడుతున్న డీఎం

కోరుట్ల, ఫిబ్రవరి 18 : మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రసాదం ఆర్‌టీసీ కార్గో ద్వారా ఆర్‌టీసీ అందిస్తుందని కోరుట్ల డిపో మేనేజర్ విజయ మాధురి తెలిపారు. సోమవారం ఆర్‌టీసీ డిపో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడా రు. భక్తుల సౌకర్యార్థం ఆర్‌టీసీ నుంచి మేడారం ప్రసాదం ఇంటింటికీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. రూ. 299 ను పేటీయం ఆప్‌లో ఈ వెంట్స్‌లో నేరుగా ప్రసాదం బుక్ చేసుకున్న వారికి పంపిణీ చేయబడునని తెలిపారు. భక్తులు బస్సు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్కానర్ సహాయంతో తమ అడ్రస్ నమోదు చేసుకోని ప్రసాదం పొందవచ్చునన్నారు. ఆర్‌టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం కోరుట్ల డిపో ఎగ్జిక్యూటివ్ రమేష్ సెల్ నంబర్ 9154298572 సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితో సమస్యల పరిష్కారం

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘ నాయకులు

జగిత్యాల, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): సమష్టి కృషితో సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు డాక్టర్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏటీఎం ప్రైవేటు ఆసుపత్రిలో జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను పలువురు సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. గౌడ సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, రాజయ్య, మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, రిజర్వ్ సబ్ ఇన్స్‌పెక్టర్ కృష్ణ, నాయకులు మల్లేశం, జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన గౌడ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

నర్సింహస్వామి ఉత్సవ కమిటీ నియామకం

కొడిమ్యాల, ఫిబ్రవరి 18 : మండలంలోని నల్లగొండ గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఉత్సవ కమిటీని ప్రభుత్వం నియామకం చేసినట్లు చొప్పదండి ఎమ్మెల్యే డా.. మేడిపల్లి సత్యం ఆదివారం తెలిపారు. ఈ నెల 20 నుంచి స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న దృష్ట్యా ఉత్సవ కమిటీలో 13 మంది సభ్యులను నియామకం చేశామన్నారు. సభ్యులుగా చిలువేరి నారాయణగౌడ్, మ్యాకల మల్లేశం, దుబ్బాసి బుచ్చన్న, పురుమల్ల మనోహర్, ఇప్ప శ్రీనివాసరెడ్డి, బొమ్మరవేని తిరుపతి, వన్నెల రమణారెడ్డి, మొగిలి నర్సయ్య, కడారి మల్లేశం, బత్తిని శ్రీనివాసగౌడ్, కొత్తపెల్లి దిలీప్‌కుమార్, భీంరెడ్డి మహేశ్వర్‌రెడ్డి. దొంగ ఆనందరెడ్డిలను ఉత్సవ కమిటీ సభ్యులుగా నియామకం చేసినట్లు ఎమ్మెల్యే ప్రకటించారు.

పోచమ్మ ఆలయంలో చోరీ

మల్యాల, ఫిబ్రవరి 18: మండలంలోని ముత్యంపేటలో గల పోచమ్మ ఆలయంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని పగులగొట్టి అందులోని దాదాపు రూ.20వేల నగదుతో పాటు వెండి వస్తువులను అపహరించుకుపోయారు. నగదుతో పాటు బంగారు, వెండి ఆభరణాలు, వస్తువులను కూడా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు పిర్యాదు చేశారు.

జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీలు

జగిత్యాలఅర్బన్, ఫిబ్రవరి 18 : జిల్లా స్థాయి బాక్సింగ్ సబ్‌జూనియర్ బాలురు, బాలికల పోటీలు సోమవారం జిల్లా మినీస్టేడియంలో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. తేదీ 01-01-2010 నుంచి 31-12-2011 సంవత్సరం మధ్యలో జన్మించినవారు ఈ పోటీలకు అర్హులన్నారు. ఆసక్తి కలవారు ఆధార్‌కార్డు, పుట్టినరోజు ధ్రువపత్రంతో పాటు రెండుపాసుపోర్ట్ సైజు ఫొటోలు తీసుకొనిరావాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతలు సికింద్రాబాద్ లాలాగూడ రైల్వే ఇనిస్టిట్యూట్‌లో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్, కార్యదర్శి గువ్వ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గలవారు 9441773080 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కళాజాతా



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం సభ్యులు

రాయికల్, ఫిబ్రవరి 18: రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఆదివారం తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. జన జాగృతి కళావేదిక కళాబృందం ఆధ్వర్యంలో కళాకారులు పల్లె సుద్దులు పాటలు, మాటలతో ప్రజలను చైతన్యపరిచారు. హెచ్ఐవీ ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో కళాకారులు గడ్డం రమేష్, గంగాధర్ నాయక్, సుమన్ పాల్గొన్నారు.

పుస్తె, మట్టెలు అందజేత

రాయికల్, ఫిబ్రవరి 18: మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన పాడి రైతు బేతి ఆనంద్ రెడ్డి-భాగ్యల కూతురు వివాహానికి పుస్తె మట్టెలను కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అంబల్ల రాజారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీపతి, బీసీయూ ఇన్‌ఛార్జి రాధాకృష్ణ, సూపర్‌వైజర్ భరతపు రాజేష్, కార్యదర్శి బెక్కెం సుధాకర్ పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ వేతనాలు సకాలంలో చెల్లించాలి

టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

జగిత్యాల, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ వేతనాలు సకాలంలో చెల్లించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడారు. ప్రతీ నెల ఒకటవ తేదీన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ పదోన్నతులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మెనీఫెస్టోలో పేర్కొన్నట్లుగా నూతన పెన్షన్ విధా నాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఉన్నతి కార్యక్రమాన్ని, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పీఆర్సీ, డీఏ ఏరియర్స్, పెండింగ్ బిల్లుల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మల్టీ జోన్-2 పరిధిలో గెజిటెడ్ హెడ్మాస్టర్లకు ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. విద్యాభివృద్ధికి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియ మించి నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. అన్ని గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించి వారికి బదిలీలు, ప్రమోషన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్స్ మంజూరు చేయాలని, మోడల్ స్కూల్స్‌లో బదిలీలు, పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, కోశాధికారి మానుపాటి బన్న, కార్యదర్శి తులసి ఆగమయ్య, నాయకులు పీవీ ప్రసాద్, గడ్డల శ్రీధర్, ఖలీద్ పాషా, అనిల్ కుమార్, జ్యోతి, బాల్లా సత్యనారాయణ, తెలంగాణ మైనార్టీ గురుకుల ప్రధాన కార్యదర్శి రాకేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

రైతులకు అండగా నిలుస్తాం

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

జగిత్యాల, ఫిబ్రవరి 18 (ఆంధ్రజ్యోతి): దేశానికి అన్నం పెట్టే రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్‌లో ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ము న్నూరు కాపు కార్యకర్తల సమావేశానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు మున్నూరు కాపు సంఘ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కండువాలను కప్పి పలువురు నాయకులను పార్టీలో ఆహ్వానించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. ఇందులో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ఉచిత విద్య సహాయం రూ. 10 లక్షలు అమలు చేస్తున్నామన్నారు. త్వరలో మరో రెండు గ్యారెంటీలు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రూ. 500లకే సిలిండర్ అమలు చేయనున్నామన్నారు. కుల గణన చేయడం చారిత్రాత్మక నిర్ణయమని వెల్లడించారు. నిరుపేదల సంక్షేమ పథకాల అమలు కొరకు పనిచేసేది కేవలం కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. ఇటీవల మున్నూరు కాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించగా సానుకూలంగా స్పందించారని వివరించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ సర్కారు రూ. 7 లక్షల కోట్లు అప్పు చేసిందని విమర్శించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల పెన్నిధి అని కొనియాడారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవ చేస్తున్న జీవన్ రెడ్డి నిరాడంబరత అందరికీ ఆదర్శనీయమన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. జీవన్‌రెడ్డికి అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు.

దేశానికి అన్నం పెట్టేది రైతు

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

వ్యవసాయమే ఉపాధిగా మలుచుకొని దేశానికి అన్నం పెట్టేది రైతు అని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ఆది నుంచి తనను ప్రజలు రైతు బిడ్డగా ఆదరించారని గుర్తు చేశారు. చట్టం పట్ల అవగాహన లేక పోవడం వల్ల హక్కులు పొందలేని వారికి ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరముందన్నారు. రైతులకు భద్రత కల్పిస్తూ, కల్లం దగ్గర ధాన్యం కొనుగోలు చేసేందుకు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు చేసి కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. కేంద్రం కనీసం మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించకపోవడంతో డిల్లీ సరిహద్దుల్లో రైతులు ధర్నా చేశారని వివరించారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతులు మినహా ఇతరులెవరూ నిల్వ చేయకుండా చట్టం చేస్తే మోదీ సర్కారు ఈ చట్టాన్ని నిలిపివేసిందని ఆరోపించారు. కానీ అదానీ, అంబానీ అప్పులు మాఫీ చేశారని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వ్యవసాయ కూలీలకు ప్రతీ యేటా వంద రోజుల పని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. స్థానిక సంస్థల్లో బలహీన వర్గాలకు కేటాయించిన రిజ ర్వేషన్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మి, పలువురు మున్నూరు కాపు సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



హాజరైన మున్నూరు కాపు సంఘ సభ్యులు, నాయకులు

ద్విచక్ర వాహనం పైనుంచి పడి తీవ్ర గాయాలు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 18: కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రం నుంచి గంగారంకు వెళ్లే దారిలో ఆదివారం టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన మల్లయ్య అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై పడి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో కాల్వ శ్రీరాంపూర్ నుంచి కారులో పెద్దపల్లికి వెళ్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ తలకు గాయమైన మల్లయ్యను తన డ్రైవర్ సహాయంతో కారులో ఎక్కించుకుని కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం బాధితుడి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్‌ఐ ఓంకార్‌యాదవ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మల్లయ్యకు మెరుగైన వైద్య చికిత్స కోసం పెద్దపల్లికి తరలించారు. మల్లయ్యను సకాలంలో ఆసుపత్రికి తీసుకు రావడం పట్ల అతని కుటుంబ సభ్యులు సారయ్యగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన


కొత్తపల్లిలో అవగాహన కల్పిస్తున్న పొలాస విద్యార్థులు

గంభీరావుపేట, ఫిబ్రవరి 18: గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో జగిత్యాల జిల్లా పొలాస వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదివారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. గ్రామీణ వ్యవస్థాపక అవగాహన అభివృద్ధి యోజన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులు సాగు చేస్తున్న పంటల విధానం, దిగుబడి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సామాజిక వనరులు, సమస్యల చెట్టు, కాలానుగున పటం తదితర అంశాలపై ముగ్గులతో చిత్రాలు వేసి రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో గౌతమి, సాయి తేజ, అజయ్, మాజీ సర్పంచ్ సరళ రాజనర్సింహరెడ్డి, నాయకులు సేనరెడ్డి, రాజు, శ్రీనివాస్, నరసింహ పొలాస విద్యార్థులు ఉన్నారు.

జాతీయ స్థాయి ఉత్సవాలకు చిల్వకోడూర్ విద్యార్థులు


జాతీయ స్థాయి ఉత్సవాలకు ఎంపికైన విద్యార్థులు

గొల్లపల్లి, ఫిబ్రవరి 18 : నేటి నుంచి ఢిల్లీలో జరగనున్న కబ్, బుల్ బుల్ ఉత్సవాలకు గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులు ఆదివారం దేశ రాజధానికి తరలివెళ్లారు. ప్రతి యేటా జాతీయ స్థాయిలో కబ్, బుల్ బుల్ ఉత్సవాలను కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు. మూడు ఏళ్లుగా కరోనా మహమ్మారి కారణంగా ఉత్సవాలను నిర్వహించలేదు. ఈ యేడు నిర్వహిస్తుండడంతో తెలంగాణ రాష్ట్రం తరపున చిల్వకోడూర్ విద్యార్థులు ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆహ్వానం అందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్. అరుణ తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనే ఈ ఉత్సవాలకు మన రాష్ట్రం తరపున మా విద్యార్థులు ఎంపికవడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన గట్ల అభినవ్, కూన సాయి, బద్రి అనిరుధ్, సికినికాంతం శివసాయి, గొడికర్ రుత్విక్, ఒల్లాల రుషి అనే విద్యార్థులు కబ్ బుల్ బుల్ ఉత్సవాలకు ఎంపికయ్యారు. కబ్ గ్రీటింగ్, జంగిల్ ప్లే, బాలుర నృత్యం, ఉత్సవ్ మేళా తదితర అంశాల్లో ఎంపికైన విద్యార్థులకు కబ్ మాస్టర్ వినోద్ గౌడ్ శిక్షణ ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కుక్కల దాడిలో 28 గొర్రెలు మృతి


మృతిచెందిన గొర్రెలు

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 18: జగిత్యాల మండలం మోతె గ్రామంలో ఆదివారం కుక్కలు గొర్రెలపై దాడి చేసి గాయపర్చిన సంఘటనలో 28 గొర్రెలు మృతి చెందాయి. అలాగే జగిత్యాల రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామంలో గతంలో కుక్కలు పశువులపై దాడిచేయడంతో పశువులు మృతిచెందిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో కుక్కల బెడద అధికమైంది. రద్దీకూడళ్లు, రోడ్ల వెంట కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడులకు దిగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఏదోఒకచోట నిత్యం కుక్కకాటు బాధితులు ఉంటున్నారు.

అనారోగ్యంతో యువకుడి ఆత్మహత్య

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 18: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీలో అనారోగ్యంతో గుండం రాజు(32) అనే యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా అంబారిపేట గ్రామానికి చెందిన గుండం రాజు మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకుని ఇందిరమ్మకాలనీలో జీవిస్తున్నాడు. రెండు సంవత్సరాల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా అనారోగ్యం బారిన పడి ఏడు నెలల క్రితం స్వదేశానికి తిరిగి వచ్చాడు. అనారోగ్యంతో పనిచేయలేని పరిస్థితిలో తీవ్ర మనస్తాపానికి గురైన రాజు ఆదివారం ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కారు బోల్తా : ముగ్గురికి గాయాలు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 18: సిరిసిల్ల పట్టణం బైపాస్ రహదారి కల్వర్టుపై అతివేగంగా వెళ్తున్న ఓ కారు బోల్తా పడింది. ఆదివారం రాత్రి రగుడు బైపాస్ నుంచి వెంకటాపూర్ వైపు ముగ్గురు ప్రయాణికులతో కారు అతి వేగంగా వెలుతూ డ్రైవర్ బ్రేకు వేయడంతో కల్వర్టు వద్ద మూడు పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని టౌన్ ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సారెస్పీ డీ-53 ఉప కాలువ కబ్జా

గొల్లపల్లి, ఫిబ్రవరి 18: గొల్లపల్లి మండలం బొంకూర్ రెవెన్యూ శివారులోని ఎస్సారెస్పీ డీ-53 ఉప కాలువను కొందరు రైతులు పూడ్చి వేయడంతో ఆయకట్టు కింది రైతుల పంట పొలాలకు సాగు నీరందడం లేదు. ఆరుగాళం చమటోడ్చి సాగు చేసిన పంట పొలాలకు సాగు నీరందక కళ్లేదుటే ఎండి పోతుండడంతో బాధిత రైతాంగం ఆందోళన చెందుతోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బొంకూర్ గ్రామ రెవెన్యూ శివారులో ఎస్సారెస్పీ డీ-53 కాలువ కింద ఆయకట్టు కింది రైతుల పంట భూములకు సాగు నీరందించేందుకు దశాబ్దాల క్రితం ఉప కాలువ (పిల్ల కాలువ)ను రైతుల పంట భూముల్లోంచి నిర్మించారు. అయితే, ఇటీవల కాలంలో కొందరు రైతులు ఉప కాలువను చదును చేసి కబ్జా చేయడంతో ప్రస్తుతం అక్కడ ఉప కాలువ నామరూపాల్లేకుండా పోయింది. అక్కడక్కడ కొందరు రైతులు కాలువను ముట్టుకోకుండా ఉంచగా, అందులో పిచ్చి మొక్కలు పెరిగి, బండరాళ్లు పడి అస్తవ్యస్తంగా తయారై కింది పంట భూములకు సాగు నీరందని దుస్థితి నెలకొంది. కొందరు రైతులు కాలువను పూడ్చివేసి యథేచ్ఛగా పంటలను సాగు చేస్తున్నారు. సుమారు 80 ఎకరాలకు సాగు నీరందించేందుకు ఈ ఉప కాలువను ఏర్పాటు చేసినట్లు రైతులు పేర్కొంటున్నారు. అయితే, మీది రైతులు కాలువను కబ్జా చేయడంతో ఆయకట్టు కింది రైతుల పంటల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అసలే, ఎస్సారెస్పీ డీ-53 చివరి ఆయకట్టుకు సాగు నీరు ఎప్పుడొస్తదో తెలియని పరిస్థితుల్లో ఆయకట్టు కింది చివరి పంట భూములకు సాగు నీరందక రైతులు తల్లడిల్లుతున్నారు. దీనిపై గతంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని పలువురు బాధిత రైతులు వాపోతున్నారు. అంతేకాకుండా అడిషనల్ కలెక్టర్ ఉప కాలువను పునరుద్ధరించాలని ఇచ్చిన ఆదేశాలను సైతం బేఖాతరు చేసినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఉప కాలువను పునరుద్ధరించి ఆయకట్టు కింది పంట పొలాలకు సాగు నీరందించాలని బాధిత రైతాంగం కోరుతున్నారు.


డీ-53 కాలువలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు


పూర్తిగా తొలగించిన ఉప కాలువ

సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయి
- మాదాసు కార్తీక్, యువరైతు, బొంకూర్

ఎస్సారెస్పీ డీ-53 ఉప కాలువ కింద 8 ఎకరాల సాగు భూమి ఉంది. ఎస్సారెస్పీ సాగునీటిని నమ్ముకుని పంటలు సాగు చేస్తున్నాం. ఎగువ ప్రాంతంలో ఉన్న కొందరు రైతులు ఉప కాలువను పూర్తిగా పూడ్చి వేసి కాలువను కబ్జా చేశారు. దీంతో తమ పంట పొలాలకు సాగు నీరందక ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి సాగు చేసిన పంటపొలాలు ఎండిపోయే ప్రమాదం పొంచిఉంది. దీనిపై గతంలో పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఆరుగాళం కష్టించి సాగు చేసిన పంట చేతికందకుండా పోతే తమ కుటుంబాలు పస్తులుండాల్సిందే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి ఉప కాలువను పునరుద్ధరించి పంటపొలాలకు సాగు నీరందించాలి.

మా దృష్టికి రాలేదు
-మహేష్, ఎస్సారెస్పీ ఏఈ

ఎస్సారెస్పీ డీ-53 ఉప కాలువ కబ్జాకు గురైనట్లు తమ దృష్టికి రాలేదు. ఆయకట్టు కింది చివరి పంట భూములకు సాగు నీరందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాం. ఎస్సారెస్పీ కాలువలను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. ఇప్పటివరకు మండలంలోని అబ్బాపూర్ - లొత్తునూర్ గ్రామాల మధ్య ఉన్న డీ-53 కాలువ గూర్చి ఫిర్యాదులు అందినవి. బాధిత రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దానిని క్షేత్రస్థాయిలో పరిశీలించాం. అయితే, అక్కడ వరి పంట వేయడం వల్ల పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. యాసంగి వరి పంటల కోతలు పూర్తి కాగానే సమస్యను పూర్తిగా పరిష్కారిస్తాం.

రాజన్న క్షేత్రంలో భక్తుల రద్దీ

వేములవాడ, ఫిబ్రవరి 18: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి దేవస్థానం ఆదివారం భక్తులతో రద్దీగా మారింది. మేడారం సమ్మక్కసారలమ్మ జాతరకు ముందు శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని దర్శించుకునే ఆనవాయితీ ప్రకారం ఆదివారం పెద్దసంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివచ్చారు. ఈ సందర్భంగా వారు ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్ల మీదుగా ఆలయంలోకి చేరుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు శ్రీ స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అధిక రద్దీ కారణంగా గర్భాలయ ప్రవేశం నిలిపివేసి శీఘ్ర దర్శనం అమలు చేస్తున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగింది. భారీ సంఖ్యలో భక్తులు బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గత వారంతో పోలిస్తే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గినప్పటికీ స్వామివారి దర్శనం త్వరగా జరగడానికి వీలుగా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.


క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

రాజన్న సేవలో సంగారెడ్డి ఎస్పీ

వేములవాడ: రాజరాజేశ్వరస్వామి వారిని సంగారెడ్డి జిల్లా ఎస్పీ సి. రూపేష్ దర్శించుకున్నారు. ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు బి తిరుపతిరావు, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు స్వామివారి ప్రసాదం అందజేశారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, సీఐ కరుణాకర్, ఎస్ఐ దిలీప్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కోనరావుపేట, ఫిబ్రవరి 18 : కోనరావుపేట మండలం సుద్దాల గ్రామశివారులో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇదరికి గాయాలు అయ్యాయి. వివరాల ప్రకారం కనగర్తి గ్రామానికి చేందిన కాదాసు వేణు అదే గ్రామానికి చేందిన మరో వ్యక్తి వేములవాడ నుండి తన ద్విచక్ర వాహనంపై కనగర్తి గ్రామానికి వస్తుండగా సుద్దాల గ్రామ శివారలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సుద్దాల నుండ్డి ఎదురుగా వస్తున్న కారు బైకును డీ కోట్టి వేల్లి పోయింది. దీంతో ఇద్దరి కిందపడి పోగ కాదాసు వేణుకు కాలు విరుగగా మరోకరికి గాయాలు అయ్యాయి. విరి ఇ ద్దరిని 108 అంబులెన్స్‌లో సిరిసిల్ల జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ప్రయాణికురాలి బ్యాగు నుంచి రూ. లక్ష మాయం

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 18: సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్‌లో ఓ ప్రయాణికురాలి నుంచి లక్ష రూపాయలు మాయమైన సంఘటన ఆదివారం వెలుగుచూసింది. కోనరావుపేట మండలంలోని మల్కపేట గ్రామానికి చెందిన లిఖిత ఓ బ్యాగులో లక్ష రూపాయలు పెట్టుకొని ముస్తాబాద్‌లోని ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ఇంటి వద్దనే ఆటో ఎక్కింది. సిరిసిల్లలోని పాత బస్టాండ్‌కు చేరుకొని ముస్తాబాద్ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కింది. బస్సు ఎక్కిన కొంతసేపటికి ఆమె బ్యాగ్ చూసుకుంది. అందులో ఉన్న లక్ష రూపాయలు మాయం అయ్యాయి. ఇంతకీ ఆ రూ. లక్ష బస్సులో ఎక్కేటపుడు ఎవరైనా కొట్టేశారా, ఆటోలో వచ్చేటపుడే ఎవరైనా తీసుకున్నారా అనేది ప్రయాణికురాలికి తెలియడం లేదు. దీంతో బస్సు దిగి పోలీసులకు సమాచారం ఇచ్చింది. టౌన్ సీఐ రఘుపతి, టౌన్ ఎస్ఐ శ్రీనివాసరావు పాతబస్టాండ్ చేరుకొని ఆర్టీసీ బస్సును తనిఖీ చేశారు. దీంతో ఆ బస్సు దాదాపు అరగంట ఆగిపోయింది. ఆ తర్వాత ఆటోలో వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించారు. ఎక్కడా ఆ డబ్బుల జాడలేదు. చివరికి బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ రఘుపతి తెలిపారు.

చెట్టు పైనుంచి పడి ఒకరి మృతి

ధర్మారం, ఫిబ్రవరి18: ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన పీసు రఘునందన్‌రెడ్డి(65) ఆదివారం ఉదయం చెట్టుపై నుంచి పడి ప్రమాదవశాత్తు కాలు జారి మృతిచెందాడు. రఘునందన్‌రెడ్డి చింతకాయలు తెంపడానికి చెట్టు పైకి ఎక్కాడు. చింతకాయలు తెంపుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడ్డాడు. తలకు తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడి కుమారుడు రవీందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

ప్రమాదకరంగా రహదారులు


ప్రమాదకరంగా ఉన్న రహదారి

రాయికల్, ఫిబ్రవరి 18: రాయికల్ మండలంలో రహదారులు ప్రమాదకరంగా మారాయి. రాయికల్ నుంచి కోరుట్ల వెళ్లే రహదారిలో మైతాపూర్ బస్టాండ్ వద్ద గతంలో వర్షాలధాటికి ఆర్ అండ్ బీ రోడ్డుకు పోసిన మట్టి కొట్టుకుపోయింది. దీంతో వాహనదారులు భయం గుప్పిట్లో ప్రయాణిస్తున్నారు. రాత్రి పూట సమయంలో వెళ్లే వాహనదారులు ఏమాత్రం పట్టు కోల్పోయినా ప్రాణాలకే నష్టం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి భద్రత కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. రోడ్లు బాగు చేసి ప్ర

ఐఐటీ సదస్సుకు ముగ్గురు ఎస్జీటీలు

పెద్దపల్లి కల్చరల్, ఫిబ్రవరి 18: గుజరాత్ రాష్ట్రంలోని గాంధీనగర్ ఐఐటీలో ఈనెల 21 నుంచి జరగనున్న వర్క్‌షాప్‌లో జిల్లా నుంచి ముగ్గురు సెకండరీ గ్రేడ్ టీచర్లు పాల్గొనబోతున్నారు. సెంటర్ ఫర్ క్రియేటివ్ లెర్నింగ్ సిసిఎల్ ఆధ్వర్యంలో మూడు విడతలుగా ఈ కార్యశాల నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన కర్రే ప్రవీణ్, జూలపల్లి మండలానికి చెందిన నల్ల రాజేందర్ రెడ్డి, పాలకుర్తి మండలానికి చెందిన సిహెచ్ కుమార్‌లు ఈ వర్క్ షాప్‌లో పాల్గొంటారని జిల్లా విద్యాధికారి కార్యాలయ వర్గాలు వెల్లడించారు. గతవారం గణితం టీచర్లు వర్క్‌షాప్‌లో పాల్గొనగా మార్చి మొదటి వారంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఐఐటీ గాంధీనగర్ కార్యశాలలో పాల్గొననున్నారు. కాగా ఈ నెల 21 నుంచి ఆంగ్ల భాష ఉపాధ్యాయులు జిల్లాకు చెందిన ముగ్గురు ఎస్జీటీలను ఎంపిక చేసి పంపుతున్నట్లు వారు పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న కాలనీవాసులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 18: సిరిసిల్ల పట్టణం మానేరు వాగులో నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అయ్యప్ప కాలనీవాసులు ఆదివారం అడ్డుకున్నారు. అనంతరం సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు, ట్రాక్టర్ యజమానాలతో అయ్యప్ప కాలనీ వాసులు వాగ్వాదం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ సిరిసిల్ల అయ్యప్ప కాలనీ నుంచి ఇసుక ట్రాక్టర్లు వెల్లడంతో రోడ్లు చెడిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పట్టణ పోలీసులు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో కాలనీ వాసులందరం కలిసి ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నామన్నారు. జేసీబీతో రోడ్డుకు అడ్డంగా ట్రాక్టర్లు వెల్లకుండా గోతి తీయడానికి యత్నించడంతో పోలీసులు, ట్రాక్టర్ల యజమానులు అడ్డుకున్నారు. తమ వీధుల నుంచి వందల సంఖ్యలో ట్రాక్టర్లు వెల్తుండడంతో పిల్లలు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని, దుమ్ము లేవడంతో తరుచూ అనారోగ్యాల బారిన పడుతున్నామని కాలనీవాసులు ట్రాక్టర్ యజమానులను నిలదీశారు. స్థానిక అవసరాల కోసం తాము ఇసుక అనుమతులతో తీసుకెల్తున్నామని ట్రాక్టర్ యజమానులు కాలనీవాసులకు తెలిపారు. రోడ్లు చెడిపోతే రోడ్డు గుంతలను పూడుస్తామన్నారు. అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దు మనిగింది.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి


రమేష్‌గౌడ్(ఫైల్)

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 18: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందనే మనోవేదనతో కరీంనగర్ జిల్లా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పూదరి రమేష్‌గౌడ్ (40) గుండెపోటుతో ఆదివారం మృతిచెందాడు. రమేష్‌గౌడ్ 16 సంవత్సరాలుగా ఆటోను నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంత కాలంగా ఆటోలో గిరాకీ లేక కుటుంబాన్ని ఎలా పోషించేదని, నెల వారి ఈఎంఐలు ఎలా కట్టేదని తీవ్ర వేదనకు గురయ్యాడు. ఆదివారం ఛాతిలో నొప్పి వస్తుందని కుప్ప కూలి పోగా, వెంటనే కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. ఆటో డ్రైవర్ కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు.

ఇండియా కూటమి నినాదం 'బీజేపీకి హఠావో.. దేశ్‌కి బచావో..'

- మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించి కేసీఆర్ మొదటి తప్పు చేశాడు
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 18 : వామపక్షాలు, ప్రజాతంత్ర, ప్రగతిశీల శక్తులు లౌకికశక్తులతో కలసి 'బీజేపీకి హటావో దేశ్‌కి బచ్చావో' నినాదంతో ఇండియా కూటమి ప్రజల వద్దకు వెళ్తుందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం సీపీఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడారు. బీజేపీ, ఎండీఏ కూటమిని ఓడించడానికి ఇండియా కూటమిలోని కాంగ్రెస్ పార్టీ అందరని కలుపుకొని పోవాలని లేకుంటే కాంగ్రెస్‌కే నష్టమన్నారు. సాగునీటి చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలి, రైతులకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. కరోనాతో కనీస సౌకర్యాలు లేక దేశ వ్యాప్తంగా దాదాపు 20 కోట్ల కార్మికులు పొట్ట చేత్తోపట్టుకొని వలసలు వెల్తున్నారని అన్నారు. వ్యవసాయదారులు, కార్మికులను కేంద్ర ప్రభుత్వం బజారు పాలు చేస్తుందని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ధరలను పెంచి సామాన్యుడి నడ్డివిరుస్తున్న నరేంద్ర మోది ప్రభుత్వం మరోసారి ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. మోది ప్రభుత్వం బాలరామున్ని తీసుకొచ్చి రామరాజ్యం అంటుందన్నారు. రామ రాజ్యం అంటే డ్రోన్ల ద్వారా రైతులపై బాష్పవాయువు ప్రయోగించడమా, లాఠీ చార్జీ చేయడం అన్ని ప్రశ్నించారు. రాముడు తండ్రికి ఇచ్చిన మాటకు కట్టుబడి అరణ్యవాసం చేశాడు. నరేంద్ర మోదీ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి లేడు అన్ని అబద్ధాలేనని అమలు కాని మాటలేనని ఆరోపించారు. మతోన్మాదం తీసుకొచ్చి మరోసారి ప్రజాస్వామ్యంను కూనీ చేయడానికి ప్రయత్నిస్తే మీ నాటకాలు సాగవని హెచ్చరించారు. మొదటి నుండి శ్రీరాంసాగర్ వరదకాలువ, ఎగువమానేరు వచ్చే వరదకాలువలు ఎందుకు కాలేదని ప్రశ్నిం చారు. మీ అధికారంతో ఇష్టానుసారంగా మీ ప్రాంతాలలో పనులను చేసుకు న్నారని ప్రభుత్వ నిధులను వాడుకున్నారని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, పట్టణ కార్యాదర్శి పంతం రవి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం బాలమహేష్, జంగం అంజన్న, అజ్జ వేణు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

తాండ్ర్యాలలో పశువుల కొట్టం దగ్ధం

కథలాపూర్, ఫిబ్రవరి 18: మండలంలోని తాండ్ర్యాలలో ఆదివారం మధ్యాహ్నం బద్దం గంగారెడ్డి అనే రైతుకు చెందిన పశువుల కొట్టం దగ్ధమైంది. మంటలు చెలరేగడంతో గ్రామస్థులు అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేసే ప్రయత్నం చేశారు. తదనంతరం ఫైర్ ఇంజిన్ రావడంతో సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించారనే అనుమానాలు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కొట్టంలో ఉన్న పశుగ్రాసంతో పాటు విలువైన టేకు దుంగలు, ఇతరత్రా వ్యవసాయ సంబంధిత వస్తువులు కాలి బూడిదయ్యాయి. మధ్యాహ్నం వేళ కావడం వల్ల పశువులు కొట్టం లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బాధిత రైతు కుటుంబం రోదిస్తోంది. ఈ ఘటనలో సుమారు రూ.6 లక్షల ఆస్తి నష్టం జరిగిందని రైతులు తెలిపారు.


తాండ్ర్యాలలో దగ్ధమైన పశువుల కొట్టం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మల్యాల, ఫిబ్రవరి 18: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు ఆదివారం మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గొల్లపల్లెకు చెందిన పెరుగు శేఖర్(25)అనే యువకుడు శనివారం రాత్రి జగిత్యాల నుంచి వస్తుండగా రాజారం వద్ద శేఖర్ ద్విచక్రవాహనం, మరో ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. దీంతో శేఖర్ తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం జగిత్యాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం అక్కడి నుంచి కరీంనగర్ తీసుకెళ్లగా ఆదివారం వేకువజామున చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



పూజలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

ధర్మపురి, 18: ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆదివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులుపాలెపు ప్రవీణ్ శర్మ, మధు గౌతమ్ శర్మ, మంత్రోచ్చరణల మధ్య అర్చకులు నంబి శ్రీనివాసచారి పుణ్యాహవచనం ప్రారంభ పూజలు నిర్వహించారు. అంతకముందు అడ్లూరి కాంతకుమారి దంపతులు క్వార్టర్‌లో ఆవుదూడ కట్టేసి పూజలు నిర్వహించారు. దేవస్థాం పక్షాన శేస వస్త్రం ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

గొల్లపల్లి: ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ నూతనంగా ప్రారంభించిన క్యాంపు కార్యాలయానికి గొల్లపల్లి మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ధర్మపురి మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు, తాజామాజీ సర్పంచ్ చిర్ర గంగాధర్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నేరవేర్చుతాం

ప్రభుత్వం విప్ ఆదిశ్రీనివాస్



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ఫిబ్రవరి 18: ఎన్నికల వేల ప్రజకిచ్చిన హామీలను తప్పక నేవేర్చుతానని వేములవాడ శాసన సభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని తొంబర్రావుపేట గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రాజేంధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సరెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజు, స్వామిగౌడ్, దామోదర్ పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు

రాయికల్, ఫిబ్రవరి 18: మండలంలోని ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస నిపుణుడు, తెలంగాణ సైకాలజీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కూర్మాచలం రఘునందన్ అవగాహన కల్పించారు. పరీక్షలకు సంసిద్ధత, పరీక్షకు సిద్ధమయ్యే విధానం, పై చదువులకు వెళ్లే మార్గం, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సంఘంలో, సమాజంలో విద్యార్థుల పాత్ర మొదలైన విషయాలపై వివరించారు. అనంతరం రఘునందన్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు ఉదయ భాస్కర్, ఉపాధ్యాయులు రాజగోపాల్, రమేష్, శ్రీనివాస్, వినోద్, సంపత్, స్వర్ణలత పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయాన్ని సదర్శించిన జిల్లా న్యాయమూర్తి



ఆలయంలో సెషన్ జడ్జ్ దంపతులు, స్థానిక న్యాయవాదులు

కోరుట్ల, ఫిబ్రవరి 18 : పట్టణంలోని వేంకటేశ్వర దేవాలయాన్ని ఆదివారం జిల్లా సెషన్ న్యాయమూర్తి నారాయణ దంపతులు సందర్శించారు. న్యాయమూర్తి దంపతులకు వేదపండితులు బానుమూర్తి, దేవాలయ శాఖ అధికారులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన న్యాయమూర్తి దంపతులకు వేదపండితులు ప్రసాదం, జ్ఞాపికను అందించి ఆశీర్వందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆకు పై శివాజీ మహారాజ్ చిత్ర పటం

ప్రతిభను చాటుకున్న సూక్ష్మకళాకారుడు



ఆకుపై గీసిన శివాజీ చిత్ర పటంతో కళాకారుడు

గొల్లపల్లి, ఫిబ్రవరి 18 : గొల్లపల్లి మండలం రాఘవ పట్నం గ్రామానికి చెందిన ప్రముఖ సూక్ష్మకళాకారుడు, కవి గాలిపెల్లి చొళేశ్వర్ చారి శివాజీ మహారాజ్ చిత్ర పటాన్ని ఆకుపై చిత్రీకరించి ప్రతిభను చాటుకున్నాడు. స్వాతంత్ర్య సమరయోధుడు చక్రవర్తి శివాజీ మహారాజు చిత్రపటం ఆకుపై చిత్రీకరించడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నాడు. చొళేశ్వర్ చారిని గ్రామ స్థులు అభినందించారు.

స్టడీ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ఫిబ్రవరి 18 : స్టడీ సెంటర్‌ను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి నరేశం అన్నారు. ఆదివారం పట్టణంలోని సి. ప్రభాకర్ గ్రంథాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన స్టడీ సెంటర్‌ను పద్మశాలి సంఘ జిల్లా అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, సి. ప్రభాకర్ గ్రంథాలయ గౌరవ అధ్యక్షుడు చెన్న విశ్వనాధం, అధ్యక్షుడు రాస భూమయ్యలతో కలిసి ప్రారంభించి సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన స్టడీ సెంటర్‌ను వినియోగించుకొని పరీక్షలలో మంచి ఫలితాలను సాధించాలన్నారు.


ఈ కార్యక్రమంలో పాఠకులు ఎల్ నరేంధర్, ఎం రా మకృష్ణ, చింత భూమేశ్వర్, సుతారి రాములు, ముక్రం, రుద్ర నాగరాజు, బోగ అశోక్, సుతారి గంగమణి, వెంకటేశ్వర్ల్, ప్రకాష్ పాల్గొన్నారు.

అయోధ్యకు బయలు దేరిన వీహెచ్‌పీ నాయకులు

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 18 : అయోధ్యలోని బాల రాముడిని దర్శించుకోవడానికి పట్టణంలోని వీహెచ్‌పీ నాయకులు బయలు దేరారు. ఆదివారం పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించినంతరం నాయకులు బాల రాముడి దర్శనానికి అయోధ్యకు బయలు దేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది భారతీయుల ఆకాంక్షల ప్రతిరూపమైన అయోధ్య రామమందిరం దర్శనానికి అయోధ్యకు బయలు దేరినున్నట్లు తెలిపారు. 500 ఏళ్ల నిరీక్షణకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం అందరికి తెలిసందేనన్నారు. అయోధ్యకు బయలు దేరిన వారిలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు పోహర్ తుకారాం, ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, నగర కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, వీరపట్నం అధ్యక్షుడు పసునూరి మారుతి, వెళ్లారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయె..

- ●నేటి నుంచి బీర్‌పూర్ లక్ష్మీనరసింహ స్వామి, 20 నుంచి నల్లగొండ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు
- ●ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు



స్వామివారు వెలిసిన ఎత్తైన గుట్ట..

కొడిమ్యాల, ఫిబ్రవరి 18 : మండలంలోని నల్లగొండ గ్రామంలోని ఎత్తైన గుట్టపై వెలసియున్న శ్రీలక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 20 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చెన్నాడి సత్యనారాయణరావు, ఈవో వడ్లూరి అనూష తెలిపారు. ఈ నెల 20న మంగళవారం ఉదయం పుణ్యా హవచనం, ఋత్వికవరుణం, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ఠ, సాయంత్రం బేరి పూజ, 21 బుధవారం ఆరాధన, ధ్వజారోహణ హవనం, బలిహరణం, గరుడ వాహనంపై స్వామి వారి ఊరేగింపు, 22 గురువారం శ్రీలక్ష్మీనృసింహ స్వామి వారి కల్యాణోత్సవం, 23 శుక్రవారం గజ, అశ్వ వాహనాలపై స్వామివారల ఊరేగింపు, 24 శనివారం ఉదయం (పౌర్ణమి)రథంపై స్వామివారి దర్శనం, సాయంత్రం రథం తిరుగుట కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని జగిత్యాల, వేములవాడ ఆర్టీసీ డిపోల నుంచి బస్సులు ప్రత్యేకంగా నడుపుతారు. విద్యుత్, నీటి, వైద్య వసతులను భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

మూడు దిక్కుల నుంచి స్వామి దర్శనం

నల్లగొండ గ్రామ శివారులో వెలిసియున్న శ్రీలక్ష్మీనర్సింహస్వామి మూడు దిక్కుల నుంచి భక్తులకు దర్శనమిస్తుండటం ప్రత్యేకతగా నిలిచింది. గుట్టపై నర్సింహస్వామి దక్షిణ ముఖాన వెలిసినట్లు పూర్వీకులు చెబుతుంటారు. అనంతరం భక్తులు ఎత్తైన నల్లరాతి గుట్టపై నిర్మించిన ఆలయంలో తూర్పు దిశలో ప్రతిష్టించిన స్వామి వారి వద్ద మొక్కులు తీర్చుకుం టున్నారు. ఎత్తైన గుట్టపై ఉన్న స్వామి వారిని దర్శించుకోలేని భక్తుల సౌకర్యా ర్థం గుట్టకింద నిర్మించిన ఆలయంలో స్వామివారు ఉత్తర దిశలో భక్తులకు దర్శనమిస్తారు. ప్రతి సంవత్సరం మాఘ మాసంలో నిర్వహించు బ్రహ్మోత్సవాలలో మూడు దిశలలో దర్శనమిచ్చు నర్సింహస్వామి వారిని వేలాది మంది భక్తులు దర్శించుకొని మొక్కులు చెల్లిం చుకు కోవటం నల్లగొండలోనే ఉంది.

ముస్తాబైన బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహా స్వామి ఆలయం

బీర్‌పూర్: జిల్లాలో కన్నుల పండగగా అంగరంగ వైభవంగా జరిగే బీర్‌పూర్ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి అంగరంగ వైభవంగా కన్నుల పండగగా ప్రారంభం కానున్నాయి. ఈ



ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు భక్తుల సౌకర్యర్థం పూర్తి ఏర్పాట్లను చేశారు. ఈ నెల 19 సాయంత్రం 6 గంటలకు స్వామి వారి ఊరేగింపు సేవ, 20న సాయంత్రం 4గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణము, 21న సాయంత్రం స్వామి వారి కల్యాణోత్స వము నిర్వహించనున్నారు. 22న సాయంత్రం అగ్ని ప్రతిష్ఠాపన, బలిహరణం, 23న ఉదయం వసంతోత్సవం, 24న ఉదయం చందనోత్సవం, సాయంత్రం డోలోత్సవం, తెప్పోత్సవం, 25న మధ్యాహ్నం పార్వేట్ ఉత్సవం, 26న వనమ హోత్సవం, 28న సాయంత్రం వేదసదస్సు, 29న ఉదయం (తెల్లవారుజా మునా) డోపుకథ, మధ్యాహ్నం మహాపూర్ణహంతి, రథోత్సవం, రాత్రి చక్రతీర్థం కార్య క్రమాలు చేయనున్నారు. మార్చి 1న సాయంత్రం ఏకాంతోత్సవం, 2న ఉదయం ఏకాదశ కలశ స్థాపన తిరుమంజనం కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి. ఈ ఉత్సవాలకు జగిత్యాల, ధర్మపురి, ఆదిలాబాద్ జిల్లా నుంచి బస్సు సౌకర్యం కలదు.

పల్లెల్లో దోమల బెడద..

- ● నామమాత్రంగా స్పెషల్ డ్రైవ్
- ● ఫాగింగ్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం
- ●అధికారుల మధ్య సమన్వయ లోపం
- ● పంచాయతీల్లో ఫాగింగ్ మిషన్లు కరువు

కథలాపూర్, ఫిబ్రవరి 16 : ప్రభుత్వం గ్రామపంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వాహణకు ఆదేశించగా పల్లెల్లో నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గడిచిన పక్షం రోజుల కిందట గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయగా వీటిని పూర్తిస్థాయిలో వినియోగించకపోవడం పట్ల నిరసన వ్యక్తమవుతోంది. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారుల మధ్య సమన్వయలోపం కారణంగా గ్రామాల్లో అంతంతమాత్రంగానే పనులు చేపట్టారని తెలుస్తోంది. మండలంలో 19 గ్రామపంచాయతీలు ఉండగా ఇటీవల జరిగిన స్పెషల్ డ్రైవ్‌లో మురికికాలువల్లో మట్టి, చెత్తాచెదారం తొలగించే పనులు చేపట్టారు. కొన్ని గ్రామాల్లో తొలగించిన మట్టిని అదే ప్రదేశంలో ఉంచడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. విపరీతంగా దోమలు పెరిగిపోగా వాస్తవానికి ముందస్తుగా ఫాగింగ్ మిషన్‌తో పొగ కొట్టాల్సి ఉండగా సగం గ్రామాల్లో ఆ ప్రక్రియ చేపట్టలేదని తెలుస్తోంది. గ్రామపంచాయతీలకు గతంలోనే ఫాగింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసినా పది గ్రామపంచాయతీల్లో మిషన్లు కొనుగోలు చేయలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో ఫాగింగ్ చేయడానికి వీలు



సిరికొండలో మురికికాలువల్లో మట్టి తొలగిస్తున్న సిబ్బంది (ఫైల్)

లేకుండా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎస్ఎఫ్‌సీ నిధులు గత ఏడాదిగా విడుదల కావడం లేదు. సర్పంచుల పదవీ కాలం ముగిసే మూడు రోజుల ముందు కేంద్ర ప్రభుత్వ నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేసింది. చిన్న గ్రామపంచాయతీలకు రు. 3 లక్షలు, 2 వేల పైచిలుకు జనాభా ఉన్న గ్రామపంచాయతీలకు రు. 6 లక్షల మేర నిధులు విడుదల చేశారు. ఈ నిధులను విద్యుత్ బిల్లు, సిబ్బందికి జీతాలు, ట్రాక్టర్ కిస్తుతో పాటు పారిశుధ్యం మెరుగు కోసం వెచ్చించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శుల మధ్య సమన్వయం కొరవడినందు వల్ల గ్రామాల్లో ఫాగింగ్ చేయ లేదని సమాచారం. పల్లెల్లో విపరీతంగా దోమల బెడద ఏర్పడిన నేపథ్యంలో ఫాగింగ్ చేయడంతో పాటు స్ప్రే చేయించాలని ప్రజానీకం కోరుతోంది.

పుస్తె మట్టెలు అందజేత

పెగడపల్లి, ఫిబ్రవరి 18 : మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన పేదింటి యువతి వివాహానికి ఆదివారం పుస్తె, మట్టెలు, బట్టలు అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు నామాపూర్ ఎంపీటీసీ కొమురెల్లి ఆనందం ప్రసూన దంపతులు. లింగాపూర్ గ్రామానికి చెందిన రాద నాగయ్య శకుంతల కూతురు జీవిత వివాహం నిశ్చయమయిన విషయం తెలుసుకుని వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తన వంతుగా పుస్తె మట్టెలు, నూతన వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో ఆనందంతో పాటు నాయకులు మాజీ ఎంపీపీ బోదనపు రాంచంద్రం, ఎంపీటీసీ పూసాల శోభాతిరుపతి, కడారి మల్లయ్య, రాయిల్ల రమేష్, సత్తన్న, రాయనర్సు , స్వామిదాసు, విజయ్, మోహన్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి

రాయికల్, ఫిబ్రవరి 18: రాయికల్ పట్టణంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు, బంజారా సేవా సంఘ్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, బానావత్ వెంకటేష్, ధర్మ జాగరణ సమితి కార్యకర్తలు తిరుకోవెల సురేందర్, రాజేష్, కుంబోజి రవి, నారాయణ, కిషన్, రాజేశం, ఖండ సంపర్క్ ప్రముఖ్ పి.లక్ష్మీనర్సయ్య, ఖండ కార్యవాహ స్వామి, ఖండ బౌద్ధిక్ ప్రముఖ్ జితేందర్ రెడ్డి, ప్రబోధన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సింగిల్ విండో డైరెక్టర్



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో చేరిన డైరెక్టర్

మల్యాల, ఫిబ్రవరి 18 : మల్యాల సింగిల్ విండో డైరెక్టర్ బట్టు విజయానంద్ బీఆర్ఎస్ నుంచి ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పారు. విజయానంద్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, ముత్యం శంకర్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, నక్క అనిల్, పవన్, మల్లేశంగౌడ్, మధు, బాపన్న, ఉన్నారు. మల్యాల సింగిల్ విండో చైర్మన్‌పై కాంగ్రెస్ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణం పెట్టగా ఈ నెల 24న చైర్మన్‌పై అవిశ్వాస కార్యక్రమం ఉండడం సింగిల్ విండో డైరెక్టర్ కాంగ్రెస్‌లో చేరటం ప్రాదాన్యత సంతరించుకుంది.

దళిత జన దీనబాంధవుడు భాగ్యరెడ్డి వర్మ



భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గొల్లపల్లి, ఫిబ్రవరి 18 : దళిత జన దీన బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ అని నాయకులు కొనియాడారు. ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల శాఖ అధ్యక్షుడు బోధనపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో దళిత జన దీనబాంధవుడు, సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ 85వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి వర్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాత డా. బీ.ఆర్. అంబేద్కర్ కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకు గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచి, ఆది హిందూ ఉద్యమ నిర్మాత భాగ్యరెడ్డి వర్మ అని నాయకులు ఆయన చేసిన సేవలను, త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్షుడు బోధనపు శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్, నాయకులు కడ మండల వెంకటి, మ్యాదరి రమేష్, గొర్రె జాకబు, దాసండ్ల పోచమల్లయ్య, ద్యాగల చందు, జనుప శ్రీనివాస్, జనుప అశోక్, బొడుగం గంగాధర్, ఇనుగంటి గంగన్న, జనుప లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ఫిబ్రవరి 18 : పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ మాదిగ యువజన సంఘ కార్యవర్గం ప్రమాణ స్వీకారాన్ని సంఘ సభ్యులు ఆధ్వర్యంలో అదివారం నిర్వహించారు. అధ్యక్షుడుగా శనిగరపు రాజేష్, ఉపాధ్యక్షుడు శనిగరపు నరేష్ ప్రదాన కార్యధర్శిగా మోర్తాడ్ రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్‌లతో అరుంధతి భవనంలో ప్రమాణ స్వీకారాన్ని సంఘ సభ్యులు చేయించారు. ప్రమాణ స్వీకా రం చేసిన సభ్యులను సంఘ సభ్యులు సన్మా నించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చిట్యాల శ్రీనివాస్, బాపురపు వెంకటి, చిట్యాల లచ్చయ్య, మెర్తాడ్ లక్ష్మీనారాయణ, చిట్యాల భూమయ్య, పేట భాస్కర్, తెడ్డు నడ్పి రాజం, చిట్యాల లక్ష్మణ్, బెక్కం అశోక్, రామిండ్ల రాంబాబులతో పాటు పలువురు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం కోసం ధర్నా

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 18: శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని తంగళ్లప ల్లి మండలం మండెపల్లి కేసీఆర్‌నగర్ కాలనీ వాసులు ధర్నా చేశారు. ఆదివారం కేసీఆర్ నగర్ ప్రధాన ద్వారం మూసివేసి భైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశాన వాటిక లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డబుల్ బెడ్‌రూం మంజూరు చేసి మౌలిక వసతులు కల్పించలేదన్నారు.

గతంలో అధికారులు 20 గుంటల స్థలాన్ని శ్మశాన వాటికకు కేటాయించారన్నారు. ప్రస్తుత తహసీల్దార్ స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ లేదు.. ఆధార్ కార్డు ఇక్కడ లేవు.. తమను కేసీఆర్ నగర్ వాసులు కాదంటూ తహసీల్దార్ తమను అవమానిస్తూ మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో గోవిందుల లక్ష్మణ్, శ్రీనివాస్, శ్రీధర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీసీ కులగణన తీర్మానం ఒక వరం

బీసీ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 18 : బీసీ కులగణన తీర్మానం అసెంబ్లీలో ఆమోదం తెలపడం అది బీసీలకు ఒక వరం లాంటిదని బీసీ విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల వాస్తవ పరిస్థితులను, వివరాలను శాస్త్రీయంగా స్వీకరించేందుకు సామాజిక ఆర్థిక కులగణన ప్రవేశపెట్టి తీర్మానాన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం చారిత్రకమని అన్నారు. కులగణన లెక్కలు రాగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను 22 శాతం నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. అసెంబ్లీలో కులగణన బిల్లుకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కల్వకుంట్ల సుజిత్‌రావు, కొమిరెడ్డి కరంచంద్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెట్టి ప్రదీప్, ఈశ్వర్, శ్రీవర్ధన్, తేజ, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీసీ కులగణన ఎన్నో ఏళ్ల కల

మెట్‌పల్లి రూరల్: అసెంబ్లీ సమావేశంలో ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టి ఆమోదం పొందిన బీసీ కులగణన ఎన్నో ఏళ్ల కలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు బీసీలను ఓటు కోసమే వాడుకొని వారి అభివృద్ధిని పక్కన పెట్టారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీలకు సంపూర్ణంగా నిధులు కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీల కంటే మైనార్టీ, ఎస్సీ, ఎస్టీలకు వేల కోట్లు కేటాయించారని, అందరి కంటే ఎక్కువ జనాభా ఉన్న బీసీలకు తక్కువ మొత్తంలో విమర్శించే విధంగా బడ్జెట్ పెట్టడం అన్యాయానికి గురి చేసినట్లయిందన్నారు.

కానీ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదింప చేయడం హర్షనీయమ న్నారు.

ఆర్థిక సహాయం అందజేత

కొడిమ్యాల, ఫిబ్రవరి 18 : గుండెకు రంధ్రంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న మండల కేంద్రానికి చెందిన చిలువేరి నరేష్‌శరణ్య దంపతుల నాలుగు నెలల చిన్నారి దన్విక‌కు ఆదివారం మండలంలోని పూడూర్ గ్రామానికి చెందిన ఏగుర్ల గణేష్‌మౌనిక దంపతులు 8 వేల రూపాయలను అందించారు. గణేష్‌మౌనికల కూతురు మొదటి పుట్టిన రోజు వేడుకలకు అయ్యే ఖర్చును పుట్టిన రోజు వేడుకలకు బదులుగా తాము చిన్నారి గుండె చికిత్సకు అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి వసంతతిరుపతిరెడ్డి 10 వేల రూపాయలను, ఇండో ఇంగ్లీష్ స్కూల్ యజమాని బోబీ జోసఫ్ 5వేల రూపాయలను అందించారు. దాతలకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పోచమ్మకు చలి బోనాలు

మల్యాల, ఫిబ్రవరి 18: మాఘ మాసం సందర్భంగా గ్రామాల్లో ఆదివారం వేకువ జామున పోచమ్మకు భక్తులు చలి బోనాలు సమర్పించారు. ప్రతి ఏటా పోచమ్మకు బోనాలను సమర్పించి చల్లంగా చూడాలని మొక్కులు పెట్టుకున్నారు. అన్ని గ్రామాల్లో ఆదివారం పోచమ్మ ఆలయాలు భక్తుల బోనాలతో సందడిగా మారాయి.

చలో సెక్రటేరియట్‌కు తరలిరండి

కథలాపూర్, ఫిబ్రవరి 18 : దూపదీప నైవేద్య అర్చకుల డిమాండ్ల సాధన కోసం ఈ నెల 20న నిర్వహించనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి తరలిరావాలని దూపదీప అర్చక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి మాధవాచార్యులు కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 6500 దేవాలయాల్లో ఇస్తున్న దూపదీప నైవేద్య అర్చకులకు ఇస్తున్న గౌరవ వేతనం సరిపోవడం లేదని పేర్కొన్నారు. అర్చకులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడం, కొత్తగా నియమితులైన దూపదీప నైవేద్య అర్చకులకు 7 మాసాల వేతనం విడుదల చేయడం వంటి డిమాండ్ల సాధనకు తరలిరావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, దేవాదాయశాఖా మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందించనున్నట్టు చెప్పారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 18 : మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఆదివారం ఎంపీటీసీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి పనులకు జడ్‌పీటీసీ దారిశెట్టి లావణ్య - రాజేష్ భూమిపూజ చేసి ప్రారంభిం చారు. గ్రామాంలో రూ. 7.50 లక్షల నిధులతో నిర్వహించనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈజీఎస్ ద్వార రూ. 6లక్షల నిదులతో మురికి కాల్వ, ఎంపీటీసీ నిధులతో రూ. 1.50లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నాయకులు భూమి పూజల చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ అధిరెడ్డి, వైస్ చైర్మెన్ పడాల లచ్చయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

వెల్గటూర్, ఫిబ్రవరి 18: స్తంభంపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆదివారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ నెల 21 నుంచి 26 వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పాకాల నరేష్ తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాదం దుబ్బస్వామి, హరి ప్రశాంత్, నప్ప తిరుపతి, యాగండ్ల గంగయ్య, మార్గం సతీష్ పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

మెట్‌పల్లి, ఫిబ్రవరి, 18 : ప్రభుత్వ ఆసపత్రిలోని రోగులకు లయన్స్‌క్లబ్ సభ్యులు అల్పాహారం పంపిణీ చే శారు. ఆదివారం లయన్స్ క్లబ్ పీడీజీ ఎస్వి తపాడియా పుట్టిన రోజు సందర్భంగా సభ్యులు అల్పాహరము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ఇల్లెందుల శ్రీధర్, జీఎల్‌టీ వడ్డపల్లి శ్రీనివాస్, కోటగిరి తిరుమలచారి, నర్సింగరావు, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌టీఎస్ కార్యవర్గ సభ్యుడిగా కొడిమ్యాల వాసి

కొడిమ్యాల, ఫిబ్రవరి, 18 : సింగపూర్ తెలుగు సమాజం కార్యవర్గ సభ్యుడిగా (ఎస్‌టీఎస్)మండల కేంద్రానికి చెందిన బైరి రవిని సభ్యులు ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 23 సంవత్సరాలుగా రవి సంగపూర్‌లో ఉంటు తెలుగు వారి కోసం సహాయ సహకారాలను అందిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన టీఎస్‌టీఎస్ అధ్యక్షుడు బొమ్మరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఇతర కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

పద్మశాలి కార్యవర్గం ఏర్పాటు

జగిత్యాలరూరల్, ఫిబ్రవరి 18 : జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ పద్మశాలి సంఘనూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా జోగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా అనుమల్ల నగేష్, కోశాధికారిగా చిప్ప గంగాధర్, ప్రధానకార్యదర్శిగా అంకం రోషన్ ఎన్నికయ్యారు.